01ATP22F_01ATP22F.qxd 22-10-2025 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు : 04

మునిసిపల్ అనుబంధ శాఖల పనితీరు పై జిల్లా కలెక్టర్ సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ .ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు వాటి అనుబంధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఓ.. ఆనంద్ బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం, తాడిపత్రి, గుంతకల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు అలాగే అమృత్ ప్రాజెక్టు అమలు గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్ని మున్సిపాలిటీలలో ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుద్ధం ఆస్తి, నీటి పన్నుల వసూళ్లు, అన్న క్యాంటీన్ల నిర్వహణ, టిడ్కో ఇళ్ళ గృహప్రవేశాలు, మెప్మా పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగాలని ఆదేశించారు.అలాగే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచుకోవాలన్నారు. తాడపత్రిలో నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులను పూర్తిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ మరియు మున్సిపల్ కమిషనర్లు,

మిగతా 4లో....

వైసిపి హయాంలో తీసుకున్న అక్రమ రుణాల సంగతి తేల్చండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం.
- సరైన సమాచారంతో రాకపోవడంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వాలి
- రైతులందరికీ యూరియా, ఎరువులు అందాలన్న సునీత

అనంతపురం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో సొసైటీల పేరుతో తీసుకున్న రుణాల సంగతి తేల్చాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం చారు. అనంతపురం నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో రాప్తాడు నియోజకవర్గ పిఎసిఎస్ పాలకవర్గం సంఘ సిబ్బంది, ఏడిసిసి బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్, ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపినాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ ఏడీసీసీ బ్యాంకు తరపున అన్ని వర్గాల వారికి రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా అందిస్తున్నా మన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కొత్తగా వచ్చిన సొసైటీ చైర్మన్లు, సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీలో మీకు ఇచ్చిన పదవులను రైతులకు మెరుగైన సేవలందించే ఒక మంచి అవకాశం లాగా భావించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా రుణాలు తీసుకున్నారని అసలు భూమిలేని వారు, సభ్యత్వం లేని వారు కూడా రుణాలు తీసుకున్నారన్నారు. వీటిపై అధికారులు సమగ్రమైన విచారణ చేయించాలన్నారు. గత వారం రోజుల నుంచి సమావేశం ఉందని చెప్పినప్పటికీ ఎందుకుసరైనసమాచారంతో రాలేదని ప్రశ్నించారు. అర్హులకు అన్యాయం చేస్తూ పార్టీల పేరుతో రుణాలు ఇచ్చుకుంటూ పోతే సొసైటీల ఉద్దేశం ఎలా నెరవేరుతుందని అన్నారు. ఇకనుంచి ఇలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. అలాగే గత ప్రభుత్వంలో తీసుకున్న రుణాలుగురించిపూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకున్న వారి నుంచి రికవరీ కూడా చేయాలన్నారు. ఏడిసిసి బ్యాంకు తరపున రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని మూడుమండలాల్లోబ్యాంకులు ఏర్పాటు చేయాలని చైర్మన్ కేశవరెడ్డిని కోరారు. అలాగే ఎక్కువగా రుణాలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇటు రైతులకు ఎరువులు, యూరియా సకాలంలో అందేలా చూడాలని డీసీఎంఎస్,చైర్మన్, నెట్టెంవెంకటేష్, కుసూచించారు. తరచూ దీనిపైసమీక్షలు జరిపితే అవసరాలు, సమస్యలు ఏంటన్నది తెలుస్తుందన్నారు. రాప్తాడు పరిధిలోఆత్మకూరు, రాప్తాడుకుతక్కువగా ఎరువులు వచ్చాయని.. పట్టణ ప్రాంతం ఉన్న అనంతపురం రూరల్ కు ఎక్కువగా ఎరువులు యూరియా వచ్చిందన్నారు. ఇది ఏ విధంగా జరిగిందో ఒకసారి ఆలోచించాలన్నారు ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా.. వెంటనే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఇకపై నిర్వహించే సమావేశాలకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దామాజపల్లి నరసింహులు, కనగానపల్లి నెట్టెంవెంకటేశ్వర్లు, రామగిరిముత్యాలు, యాలేరుకృష్ణమోహన్ చౌదరి, మరూరు గోపాలు, ముట్టాల లింగన్న, బుక్కచెర్ల బ్రహ్మానందరెడ్డి, రాచానపల్లి పామురాయి రఘు,చియ్యేదులక్ష్మీనారాయణ, అన్ని సొసైటీల సీఈఓలు, సిబ్బంది, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, మేకలవేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విచారణలో పాఠశాల గుట్టురట్టయ్యేనా..?

- స్కూల్ సమస్యలుపై డిఈవోకు ఫిర్యాదు చేసిన ఓ ఉపాధ్యాయురాలు
- ఆరోపణలు పై విచారణ చేపడతాం డిఈవో

డిఈవో ప్రసాద్ బాబుకు ఫిర్యాదు చేస్తున్న ఉపాధ్యాయురాలు

గుమ్మఘట్ట అక్టోబర్ 22 ప్రభాత వార్త

మండలంలోని 75 వీరాపురం తాండ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎదుర్కొంటునటివంటి సమస్యలపై ఓ ఉపాధ్యాయురాలు డిఈవో ప్రసాద్ బాబు దృష్టికి తీసుకెళ్లారు వినతి పత్రంలో పేర్కొన్నటువంటి సమస్యలు ఈ విధంగా ఉన్నాయి... గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం తండా గ్రామంలో విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని బడి సమయంలోనే వారి ఇళ్ల దగ్గరికి వెళ్ళవలసి వస్తున్నదని జూలై 2025 లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాట్లు ప్రతి విద్యార్థి తన ఇంటి నుండి రెండు కుర్చీలను తీసుకొని రమ్మని చెప్పటంతో విద్యార్థులు వారి ఇంటి నుంచి కుర్చీలను మోసుకొని రావటం తిరిగి వారింటికి మోసుకుని వెళ్ళటం జరిగినదని మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో కనీసం త్రాగినీరు భోజనం ఏర్పాట్లు చేయలేదని అంతేకాకుండా ఎంఈఓ మహిళ ఉపాధ్యాయురాలపై దురుసుగా ఉండటం బాధాకరమైన విషయమని ఉపాధ్యాయురాలు సెలవు పెడితే విషయాన్ని సి ఆర్ పి కి తెలియజేయాలని ఎంఈఓ సోమశేఖర్ చెప్పడం గమనించవలసిన విషయమని ఈనెల 21వ తేదీన లోకల్ హాలిడే వదిలిన విషయం కూడా ఉపాధ్యాయురాలుకి తెలియకపోవడం విద్యార్థులకు కూడా చెప్పకపోవడం స్టాఫ్ ఆర్డర్స్ రికార్డ్స్ లో రాయకపోవడం ఈ విషయాన్ని ఎంఈఓ దృష్టికి ఉపాధ్యాయురాలు తీసుకొనిపోతే ఒక మహిళ ఉపాధ్యాయురాలు అనుకోకుండా ఏక వచనముతో సంబోధిస్తూ నీకు టెంకాయ కొట్టి చెప్పాలా అంటూ పరుష పద జాలాన్ని గ్రామస్తులు ముందర మాట్లాడటం బాధాకరమైన విషయమని అదేవిధంగా స్కూల్ సమస్యలు ఎంఈవో 2 రామచంద్ర దృష్టికి కూడా తీసుకొనివెల్లగా మిమ్మల్ని వేరే పాఠశాలకు వేస్తాము అక్కడికి వెళ్ళండి మీరు

మిగతా 4లో....

టిడిపిలో వేధింపులపై సీనియర్ నాయకుడు ఆందోళన

-ఎన్టీఆర్ విగ్రహానికి తల బాదుకుంటూ కన్నీరు

ఎన్టీఆర్ విగ్రహం ముందు రోదిస్తున్న ఆవులరెడ్డి

లేపాక్షి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో ఓ నాయకుడు తనను వేధింపులకు గురి చేస్తున్నాడని నిరసిస్తూ లేపాక్షి మండలం సిరివరంకు చెందిన సీనియర్ నాయకులు ఆవులరెడ్డి వినూత్న రీతిలో తన ఆవేదనను వెలిబుచ్చాడు. మండల కేంద్రమైన లేపాక్షిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు మంగళవారం రాత్రి చేరుకుని కొన్ని నిమిషాల పాటు అందరూ చూస్తుండగా తాను ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకుంటూ ఎన్టీఆర్ విగ్రహానికి తలబాదుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగించిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. సిరివరం చెరువు నీటి సంఘం అధ్యక్షులుగా ఉన్న ఆవులరెడ్డి తనకు జరిగిన అన్యాయంపై ఎమ్మెల్యే బాలకృష్ణకు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశాడు. తనకు అన్యాయం చేసింది కేవలం టిడిపికి చెందిన గ్రీన్ పార్క్ నాగరాజు అని గట్టిగా కేకలు వేశారు. తనను బలవంతంగా తాగునీటి సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేయించారని, వారిపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని ఎన్టీఆర్ పాదాల ముందు మోకరిల్లి పలుమార్లు తల బాదుకున్న సంఘటన అందరినీ కలచి వేసింది. వివరాల్లోకి వెళితే గత ఎమ్మెల్యే ఎన్నికల్లో సిరివరం పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ తగ్గింది అన్న కారణంగా సీనియర్ నేతలపై వేటు వేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా గత వారంలో లేపాక్షి మండల మాజీ జెడ్పిటిసి హిందూపురం

మిగతా 4లో....

జెసి ప్రభాకర్‌రెడ్డి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌కు ఎందుకు క్షమాపణ చెప్పాలి

విలేకర్లతో మాట్లాడుతున్న తాడిపత్రి టిడిపి నాయకులు

- వెంగన్నపల్లిలో వైసిపీ కార్యకర్తలను ఇంత వరకు అరెస్టు చేయలేదు
- తాడిపత్రి టిడిపి నేతల ప్రశ్నలు

అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌కు ఎందుకు క్షమాపణ చెప్పాలని ఏఎస్‌పి కాళ్లు విరగొడతాం, గన్నులతో కాలుస్తామంటే మేము గాజులు తొడుక్కోవాలా అని తాడిపత్రి టిడిపి నాయకులు బుధవారం ప్రత్యేకంగా తాడిపత్రిలో జరిగిన విలేకర్ల సమావేశంలో పోలీసు అధికారుల సంఘాన్ని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వంలో పోలీసు అధికారుల సంఘం సరిగా స్పందించ లేదని, టిడిపి హయాంలోనే స్పందిస్తోందని వారు విమర్శలు గుప్పించారు. అనంతపురంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం తరుపున సాకే త్రిలోక్ నాథ్ తదితరులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తీరును తప్పుపట్టడంతోపాటు ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌కు క్షమాపణలు చెప్పాలని, తమ పద్ధతులనుమార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తాడిపత్రిలో టిడిపి నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి పోలీసు అధికారుల సంఘాన్ని పలు విషయాల్లో ప్రశ్నించారు. తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్ ఇష్టం వచ్చినట్లు అక్రమ కేసులు పెడుతుంటే మేము ఊరుకోవాలా అని ప్రశ్నించారు. యాడికి మండలం వెంగన్న పల్లె గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలపై వైసిపి వారు వేట కొడవలితో దాడి చేస్తే ఇంత వరకు అరెస్టు చేయలేదని బాధితుల మీదనే ఏఎస్‌పి చొరవతో రేప్ కేసు పెట్టించారని వారు ఆరోపించారు. తాడిపత్రిలో మహిళా కౌన్సిల్ సభ్యుల మీద 307 కేసులు పెట్టినప్పుడు, దాడులు చేసినప్పుడు మీరు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ప్రకాష్ అనే ఏఆర్ కానిస్టేబుల్ టిఎ, డిఎల సరండర్స్ గురించి అడిగి నందుకు ఆ రోజు మీ పోలీసు అధికారుల సంఘం ఏమైందని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో కడప ఇంటెలిజెన్సీ సిఐపైన దాడి చేస్తే మీ పోలీసు అధికారుల సంఘం ఏమైందన్నారు. మాజీ మంత్రి రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఒక సిఐని చెప్పుతో కొడతా అంటే మీ పోలీసు అధికారుల సంఘం ఏమైందని అన్నారు. గతంలో ఇంటెలిజెన్స్ డిజిగా వెంకటేశ్వర్లు ఉన్నప్పుడు వైసిపి నేతలు ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడితే ఆ రోజు ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా అనంతపురంలో ఉన్న పోలీసు అధికారుల సంఘానికి రిజిస్ట్రేషన్ ఉందా, రిజిస్ట్రేషన్ ఉంటే దాన్ని పత్రికా ముఖంగా తెలియజేయాలని వారు సాకే త్రిలోక్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. 30 సంవత్సరాల నుంచి అనంతపురం పట్టణంలోనే మీరు పని చేస్తున్నారు. మిగతా వారికి ట్రాన్స్‌ఫర్స్ వస్తున్నట్లు మీకు వర్తించవా అని తాడిపత్రి టిడిపి నాయకులు పోలీసు అధికారుల సంఘం నాయకుడు సాకే త్రిలోక్‌నాథ్‌ను ప్రశ్నించారు.

ప్రజలకిచ్చిన ప్రతి హామీను అమలు చేస్తున్నాం..!

హావళిగి గ్రామంలో పైప్‌లైన్ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

- రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి మొదటి కూలీగా పనిచేస్తా
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం పేదల కోసమే పనిచేస్తుంది
- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- హావళిగి, పాల్తూరు గ్రామాల్లో రూ.7.40 కోట్లతో తాగునీటి సరఫరా నూతన పైప్‌లైన్లు ప్రారంభించిన మంత్రి

సభలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

పాల్తూరు గ్రామంలో మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ప్రజలకిచ్చిన ప్రతిహామీను బాధ్యతగా అమలు చేస్తున్నామని రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు మొదటి కూలీగానే పనిచేస్తానని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

బుధవారం ఆయన ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం హావళిగి, పాల్తూరు గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ నిధులు 7.40 కోట్ల రూపాయల వ్యయంతో హావళిగి, పాల్తూరు, జి.మల్లాపురం, కరకముక్కల, చీకలగుర్కి, ఉండబండ, విడపనకల్లు ఇతర గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పించే నూతన పైప్‌లైన్, పంప్ సెట్‌ను అట్టహాసంగా జరిగిన కార్యక్రమాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమమైనా తానే చేశానని అనంతపురం-బళ్లారి రోడ్డు, జూనియర్ కళాశాల కట్టినా, ఆసుపత్రి కట్టినా, గ్రామాల్లో పాఠశాలల భవనాలు కట్టినా, జీబీసీ కాలువలను సిమెంట్ లైనింగ్ కూడా తానే చేయించానన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కాలువల్లో గంప మన్ను తీయలేదన్నారు. హావళిగి గ్రామంలో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రామానికి పైప్‌లైన్ వేయడం జరిగిందని మరో 10 సంవత్సరాలు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. ఉరవకొండ తనకు రాజకీయంగా జన్మనిచ్చి ఈస్థాయికి తీసుకు వచ్చిందని గెలిచినా, ఓడినా 30 సంవత్సరాలుగా ప్రజలను వదిలిపెట్టలేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అడక్కపోయినా నీటి పథకాన్ని మంజూరు చేశామన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయన్న మంత్రి అన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరిస్తామనా న్నారు. పాఠశాలలు, సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు అన్నింటిని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళతామని, కచ్చితంగా ఎక్కడ ఉన్నా ప్రజల కోసం పనిచేస్తామన్నారు. రాజకీయంగా పెద్ద స్థానంలో కూర్చోబెట్టారని, అది మీ ఆశీర్వాదమేనని ఈ రోజు మంత్రిగా రాష్ట్రం కోసం పని చేయాల్సి వస్తోందని రోజూ ఉదయం 10 గంటలకు వెళితే రాత్రి 11 గంటలకైనా ఇంటికి వచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రం అప్పుల ఇబ్బందుల్లో ఉందని ఉరవకొండ నియోజకవర్గమే కాదు, రాష్ట్రం మొత్తాన్ని కూడా నిలబెట్టుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. హామీ ఇచ్చిన పథకాలను అమలు చేస్తూ వస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఇద్దరు ముగ్గురు పిల్లలున్నా ఆర్థిక సాయం అందిస్తున్నామని, రైతులకు అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, పెన్షన్లను 4వేల రూపాయలకు పెంచడం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లాంటి ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం పేదల కోసం పనిచేయడానికే ఉందన్నారు. ఈ ఏడాది మంచి వానలు పడ్డాయని మిరప బాగా పండి రైతులు లాభపడాలని కోరుకుంటున్నానన్నారు. గ్రామస్థులు గ్రామానికి ఉచిత బస్సు కావాలని అడిగారని అంతరాష్ట్ర సర్వీసులలో హావళిగి నుండి ఉరవకొండకు ఉచితంగా బస్సుల్లో ఎక్కించేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ హనుమంతు, పాల్తూరు సర్పంచు బ్యూలా రాణి, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో సత్యబాబు, మండల పరిషత్ ఏవో భాస్కర్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈఈ ముజామిల్, పీఆర్ ఏఈఈ లక్ష్మీనారాయణ, ఏవో పెన్నయ్య, వెలుగు ఏపీఎం కాలేనాయక్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మల్లేశ్వరి, హౌసింగ్ ఏఈఈ శేఖర్, టీడీపీ మండల కన్వీనర్ బి.డి.చిన్న మారెయ్య, వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీలు ప్రతాప్‌నాయుడు, సుంకరత్నమ్మ, స్థానిక నాయకులు కాలువ మారెయ్య, గడ్డం మారెయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజానీకం పాలిట ద్రోహి చంద్రబాబు

- వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత మాట్లాడుతున్న దృశ్యం

చైర్మన్, ఎంపిపి సంతకాలు చేసిన దృశ్యం

గుత్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పాలిట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక శనిగా, ద్రోహిగా ఉన్నారని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ తిప్పేస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దిలీప్‌రెడ్డి, తదితరులు విమర్శించారు. స్థానిక కెఎం ఫంక్షన్ హాల్‌లో బుధవారం వైకాపా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా పార్టీ పట్టణ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారితో పాటుగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పేదలకు ఉచిత వైద్యం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, తదితర పథకాలను అమలు చేశారన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వపరంగా నిర్మాణాలు చేపట్టగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని పిపిపి పద్ధతిన ప్రైవేట్ పరం చేస్తోందని ఆరోపించారు. తద్వారా పేద ప్రజానీకానికి వైద్య సౌకర్యాలు అందని దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో పోలీస్ అధికారులకు, జర్నలిస్టులకు రక్షణ కరువైందన్నారు. ఇందుకు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఏఎస్‌పి రోహిత్‌కుమార్ చౌదరి పట్ల చేసిన వ్యాఖ్యలు, గుమ్మనూరు జయరాం విలేకరులను రైలు పట్టాలపై పడుకుని పెడతానన్న వ్యాఖ్యలను వారు ఉదాహరించారు. సామాన్య ప్రజానీకానికి రక్షణ ఎక్కడ అంటూ వారు ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వానికి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజానీకం గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో 70 వేల దాకా సంతకాలు సేకరించి, కోటి సంతకాలతో గవర్నర్‌కు మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వినతిపత్రం అందజేస్తారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరచాలని కార్యకర్తలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ హున్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు వరలక్ష్మియాదవ్, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్ యాదవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సివి రంగారెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మైనుద్దీన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్యయాదవ్, కౌన్సిలర్లు వరదరాజులు, రమణ, నరేష్, వాల్మీకి శివ, నజీర్, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, బేదల వెంకటరాముడు, డాక్టర్ శాంతిప్రియ, తోట శ్రీదేవి, రంగ స్వామి, దస్తగిరి, రామాంజి, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మహమ్మద్‌షఫీ, ఎస్‌సి సెల్ కన్వీనర్ మల్లికార్జున, అబ్దుల్, రఫూఫ్, సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదు

మున్సిపల్ చైర్పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డికి పోలీస్ శాఖ హితం

పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ ఉద్యోగుల సంఘం నాయకులు

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి పోలీస్ శాఖపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడారు. బుధవారం ఎస్సీ కార్యాలయం ఆవరణంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎవరిని పడితే వారిని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోలీస్ శాఖ పైన కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు అన్నారు. పోలీసుల అమర దినోత్సవం రోజు పోలీస్ శాఖ ఎంతో ఇష్టపూర్వకంగా చనిపోయిన కుటుంబాలకు ఆప్యాయత కలిగి విధంగా పండగ వాతావరణం చేసుకుంటుంటే ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పోలీస్ శాఖను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. అలాంటి వాతావరణం లో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పోలీసు ఉద్యోగుల మనసు బాధ పెట్టే విధంగా ఉంటుందని ఆయన ఆలోచించాల్సిన అవసరం ఉంది. వయసులో పెద్దవారైనప్పటికీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ప్రజల ముందర కించపరిచే విధంగా పోలీస్ ఉద్యోగుల పైన ఇలాంటి వ్యాఖ్యలు చే

పూజల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ అక్టోబరు 22 ప్రభాతవార్త

లక్ష్మీ పూజలో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప లక్ష్మీ పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం రాయ

భోజనాలు వడ్డిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు తదితరులు

దుర్గం పట్టణం లోని పాత బస్టాండు ప్రాంతంలో హమాలి యూనియన్ కార్యాలయంలో ఆ యూనియన్ అధ్యక్షుడు కురుబ గురుమాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మీ పూజలో వాల్మీకి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మలకన్న, సభ్యులు, మిత్రులతో కలిసి లక్ష్మీ పూజ, అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకొని పాడ్యమి సందర్భంగా ప్రతి ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహించే లక్ష్మీ పూజను పైగేరి హమాలి యూనియన్ సభ్యులు వేద పండితులు రామకృష్ణస్వామి చే కార్యాలయంలో పూజలు చేయించి పూజకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. అనంతరం కార్యాలయం ఆవరణలో భక్తుల కోసం ఏర్పాటుచేసిన భోజన సౌకర్యంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి, ఉపాధ్యక్షుడు, సభ్యులు, మిత్రులు పాల్గొని భోజనాలు వడ్డించారు. పైగేరి హమాలి యూనియన్ సభ్యులు వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి, ఉపాధ్యక్షులు, సభ్యులు, మిత్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైగేరి హమాలి యూనియన్ సభ్యులు రుద్ర తదితరులు, వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, పై తోట ముత్తయ్య, శ్రీనివాసులు, మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, రఘునాయక్, చిరు వ్యాపారి భీమరాజులు, లక్ష్మీ బజార్ లక్ష్మీనారాయణ హమాల్ యూనియన్ ఉపాధ్యక్షుడు గొల్లనాగరాజు, సభ్యులు గొల్ల బండి నాగరాజు, ఆంజనేయులు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా అందని స్త్రీ నిధి ఆర్థిక సహాయం

నెరవేరని ప్రభుత్వ ఆశయం

నిర్లక్ష్యపు నీడలో అధికార యంత్రాంగం

శెట్టూరు (కళ్యాణదుర్గం రూరల్) అక్టోబర్ 22 ప్రభాతవార్త

శెట్టూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయం

స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆర్థిక తోడ్పాటు నివ్వడానికి రుణ సదుపాయం కల్పించడం తోపాటు మహిళా సంఘ సభ్యులకు తమ పిల్లల విద్య నిమిత్తం ఉన్నత విద్య అభ్యసించడానికి ప్రభుత్వం రూపొందించిన స్త్రీ నిధి ఆర్థిక సహాయం ఆరు నెలలుగా అందకుండా పోవడంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాలకు ఒక్కో సభ్యురాలికి లక్షరూపాయల వరకు రుణసదుపాయం మంజూరు చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అమలుకు నోచుకోకపోవడంతో మహిళలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి వివరాల్లోకెళితే నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రం సెట్టూరు గ్రామైక్య సంఘ పరిధిలోని సుమారు 250 మంది మహిళలకు గత ఆరు నెలలుగా స్త్రీ నిధి లాగిన్ తెరవకపోవడంతో ఆర్థిక సహాయం అందకుండా పోతుంది కారణం అడిగితే సంబంధిత అధికారులు రుణాలుతీసుకున్న మహిళాసంఘ సభ్యులు సక్రమంగా చెల్లించలేదని ఎవరో చేసిన మొండి బకాయిలకు సంక్రమంగా ప్రతి నెల రుణాలను చెల్లించిన మహిళా సంఘ సభ్యులకు కూడా తీరని అన్యాయం జరుగుతోంది సకాలంలో రుణకంతులు కట్టిన వాళ్లు మొండి బకాయిలు పడిన వాళ్లు ఇద్దరినీ ఒకే గాటికి కట్టేయడం ఏంటని మహిళలు ప్రశ్నిస్తున్నారు నిర్లక్ష్యం చేసిన సంఘాలకు రుణ మంజూరు చేయకుండా ఉన్న పర్వాలేదు కానీ సక్రమంగా కంతులు కట్టినవారికి కూడా ఇబ్బందులకు గురి చేయడం ఏంటని తమ ఇబ్బందులు పట్టించుకునేవారు ఎవరని మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు మండల పరిధిలోని సెట్టూరు తోపాటు లక్ష్మంపల్లి చెర్లోపల్లి క్లస్టర్లలోని మహిళా సంఘ సభ్యులకు కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయని మహిళలు తెలియజేస్తున్నారు ఎన్ పిఏ 20లక్షలలోపు ఉంటే లాగిన్చేయవచ్చునని దానికన్నా అధిక మొత్తంలో మొండి బకాయిలు ఉన్నట్లయితే తమ చేతిలో ఏమీ లేదని స్థానిక సిబ్బంది చేతులెత్తేస్తున్నారు మహిళా సభ్యుల సమావేశాలను సక్రమంగా నిర్వహించి మొండి బకాయిలను వసూలు చేయవలసిన క్షేత్రస్థాయి సిబ్బంది తూతూ మంత్రంగా విధులు నిర్వహించి చేతులు దులుపుకోవడం తోనే ఈ సమస్య తలెత్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది ఏది ఏమైనప్పటికీ సంబంధిత సిబ్బంది రుణం సద్వినియోగం చేసుకొని సకాలంలో కంతుల కట్టిన వారికి స్త్రీ నిధి సహాయాన్ని అందించాలన్న డిమాండ్ వినిపిస్తోంది ఈ విషయమై స్థానిక ఏపిఎం హుస్సేన్ ను వివరణ కోరగా ఎన్పీఏ లో ఉన్న బకాయిని త్వరలోనే కట్టించి మహిళలకు స్త్రీ నిధి లాగిన్ ఓపెన్ చేసే విధంగా పై స్థాయి అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తానని తెలిపారు.

అనారోగ్యంతో విశ్రాంత విఆర్వో మృతి

కుందుర్పి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మృతుడు నాగప్ప(ఫైల్ ఫొటో)

కుందుర్పి మండల కేంద్రానికి చెందిన విశ్రాంత విఆర్వో వెట్టి నాగప్ప అనారోగ్యంతో అనంతపురం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసు కున్న స్థానిక నాయకులు ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ సంగీత,నాటక రంగస్థలంలో అద్భుత కళా నైపుణ్యం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి వారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

భార్యను చంపిన భర్త అరెస్టు

రాయదుర్గం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

డి.హిరేహాల్ మండలంలోని మురడి గ్రామంలో జరిగిన హత్య కేసులో ముద్దాయి హనుమంత రాయుడు ను పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలు బుధవారం మద్యాహ్నం రాయదుర్గం రూరల్ సర్కిల్ కార్యాలయంలో సిఐ వెంకటరమణ వెల్లడించారు. ఈనెల 20 న మురడి గ్రామంలో నాగమణి ని భర్త హనుమంతరాయుడు గొడ్డలితో దారుణంగా నరికి చంపాడని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేసి బుధవారం ఉదయం కళ్యం సమీపంలో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. కోర్టులో ప్రవేశపెడతామన్నారు. ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డుల తనిఖీ

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఆరోగ్య సిబ్బంది దృశ్యం

మండల పరిధిలోని బైరసముద్రం నందు నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం బైరసముద్రం చివాలయానికి సంబంధించిన పలు రికార్డులు బుధవారం తనిఖీ చేశారు. 202325 సంవత్సరాల మధ్య గల ఆర్.సీ.హెచ్ రికార్డులు, గర్భవతులకు, చిన్న పిల్లలకు సంబంధించిన ఎంసీహెచ్ కార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఎన్ఎమ్ గర్భవతుల నమోదు చేసిన వెంటనే వారికి సంబంధించిన అన్ని వివరాలు కార్డులో రాయాలని , ప్రతి గర్భవతి సుఖమైన కాన్పు జరుగులాగున రెండు టీడీ ఇంజక్షన్లు, ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి ద్వారా నాలుగు సార్లు చెకప్ చేయాలని తెలిపారు. ముఖ్యంగా హై రిస్క్ గర్భవతుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వారిని తరచూ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి సుఖమైన కాన్పు జరిగే బాధ్యత సంబంధిత ఆశా కార్యకర్త , ఎఎన్ఎమ్, ఎంఎల్.హెచ్ పీ తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల ఆరోగ్యావసరాలు తీర్చే బాధ్యత మనపైనే ఉందని ప్రతి ఒక్కరూ ఈ విషయంలో శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అఫ్ తాబ్, జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు డీపీహెచ్.ఎన్ హేమలత, జరీనా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, సూపర్వైజర్ రామలక్ష్మమ్మ,, ఫార్మసిస్ట్ మహేష్, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్, ఎం ఎల్ హెచ్ పీ లు షైనీ, సాయి మోనిక, నాగమణి, సల్మా, దీప్తి, సువర్ణ, ఏఎన్ఎంలు సన్న లింగమ్మ, వరలక్ష్మీ, సావిత్రి,, మహాలక్ష్మి ఆశా కార్యకర్తలు సునీత, ఈశ్వరమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

డబ్బు పోగొట్టుకున్న మహిళకు డబ్బు అప్పగించిన ఎస్సై

కనేకల్లు అక్టోబర్ 22 ప్రభాతవార్త

బాధితురాలకు నగదు అప్పగిస్తున్న ఎస్ఐ నాగ మధు

కనేకల్ క్రాస్ లో బస్సు ఎక్కుతుండగా పోగొట్టుకున్న 22 వేల నగదు మూడు ఆధార్ కార్డులు ఒక యూనియన్ బ్యాంక్ పాస్ బుక్ మరియు ఒక ఏటీఎం లను కణేకల్ పోలీసులు సిసి కెమెరాల ద్వారా ఛేదించి బాధితులకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగ మధు అందించారు. ఈనెల 17న గోపులాపురం గ్రామానికి చెందిన హరిజన గీతమ్మ, భర్త లేట్ రామకృష్ణ అను ఆమె పొదుపు సంఘంలో అప్పు కట్టడానికి కణేకల్లో తెలిసినవారి దగ్గర 22 వేల రూపాయలు అప్పుగా తీసుకొని కనేకల్ క్రాస్ నుంచి గోపులాపురం వెళ్లడానికి బస్సు ఎక్కుతుండగా తన వద్ద ఉన్న 22వేల నగదు, మూడు ఆధార్ కార్డులు, యూనియన్ బ్యాంక్ అకౌంట్ బుక్, మరియు ఒక ఏటీఎం ఉన్న కవరును కింద పడవేసుకుంది. కనేకల్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసింది. కనేకల్లు ఎస్ఐ నాగ మధు, ప్రొబేషనరీ ఎస్సై నారాయణ రెడ్డి మరియు సిబ్బంది కణేకల్ పోలీస్ స్టేషన్ ద్వారా మెయింటైన్ చేస్తున్న కనేకల్ క్రాస్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా కింద పడిన సదరు కవర్ను ఒక మహిళ తీసుకోవడం సీసీ కెమెరాల ద్వారా గుర్తించమన్నారు. కనేకల్ మండలానికి చెందిన మహిళ అనంతపురంలోని ఆసుపత్రికి వెళుతూ వున్నపుడు దొరికిందని, ఆమె హాస్పిటల్ కి వెళ్తూ దానిని ఆమెతోపాటే తీసుకెళ్లానని తెలిపారు. తిరిగి వచ్చాక పోలీసులు విచారించడంతో పోలీసులకు అప్పగించింది. పోగొట్టుకున్న కవర్ను అందులో ఉన్న 22వేల రూపాయల నగదు, మూడు ఆధార్ కార్డులు, ఒక యూనియన్ బ్యాంక్ అకౌంట్ బుక్ మరియు ఒక ఏటీఎం కార్డునులను కణేకల్ పోలీసులు బాధితురాలును స్టేషన్కి పిలిపించి అప్పగించడంతో ఆమె ఆనందంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గవి సిద్ధేశ్వరునికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు

-కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కిటకిటలాడిన ఆలయాలు

ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని గవిమఠంలో వెలసిన గవి సిద్ధేశ్వరస్వామికు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక మాసం ప్రారంభం తొలిరోజు బుధవారం రుద్రాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు విరుపాక్షి స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామునే స్వామివారికి, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించి మూలవిరాట్ను ప్రత్యేకంగా అలంకరించి బిల్వార్చనలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి సిద్ధేశ్వరస్వామిను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కార్తీక తొలిరోజు కావడంతో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని పురాతన శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

రిలే నిరాహార దీక్షలకు సిపిఐ ఎంఎల్ సంఘీభావం

రిలే దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

గుంతకల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త

కార్పోరేట్ సెలూన్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ క్షవర వృత్తిదారులు వంశపారంపర్యంగా కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారని పేర్కొన్నారు. కార్పోరేట్ సెలూన్ల వల్ల వారి జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పట్టణంలో దాదాపు 400 షాపుల ద్వారా 2 వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కార్పోరేట్ సెలూన్లను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలు బుధవారం 2వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, రామాంజనేయులు, నాయకులు రాందాస్, బాషా, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

లోఓల్టేజ్ సమస్యలపై చర్యలు తీసుకోండి

ఎస్.ఇ. సంపత్ కుమార్

హిందూపురం అక్టోబర్ 22 ప్రభాతవార్త

సూచనలిస్తున్న ఎస్.ఇ. సంపత్ కుమార్, ఇఇ శ్రీధర్

విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా లోవోల్టేజ్లో సమస్యలు ఉంటే సత్వరమే చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ ఆదేశించారు. బుధవారం హిందూపురం డివిజన్ కార్యాలయంలో

హాజరైన ఏడీ, ఎఇలు

సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ హాజరయ్యారు. హిందూపురం సబ్ డివిజన్ పరిధిలోని సంబంధిత ఇంజనీర్లు పాల్గొన్నారు. ఎస్ ఇ మాట్లాడుతూ గృహ వినియోగదారులకు నచ్చి చెప్పి స్మార్ట్ మీటర్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం వచ్చిన దరఖాస్తుల్లో సీనియారిటీ ఆధారంగా చాప్యం లేకుండా అందజేయాలని అన్నారు. విద్యుత్ సరఫరా లో ఫిర్యాదులు ఏవైనా వస్తే వెంటనే స్పందించి పరిష్కరించాలని నిర్లక్ష్యం తగదని ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు

అధికారులు మొక్కలు నాటుతున్నారు రియల్టర్లు చెట్లు నరుకుతున్నారు

-అటవీశాఖ అధికారులు రియల్టర్లకు సహకరిస్తున్నారు

లేపాక్షి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న అధికారులు (ఫైల్ఫోటో)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పచ్చదనం పెంపొందించడం కోసం వందల కోట్ల రూపాయలను వెచ్చించి మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతోంది. అధికారులు ఏ

చెట్లను కొట్టి వేయిస్తున్న రియల్టర్లు (ఫైల్ఫోటో)

కార్యక్రమానికి వెళ్లినా మొక్కలు నాటాలని ప్రజలకు విద్యార్థులకు సూచిస్తూ మొక్కలు నాటుతున్నారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఏటా లక్షలాది మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు అవసరమైన నిధులను కూడా వెచ్చించడం జరుగుతుంది. పచ్చదనం ఈ విధంగా పెంపొందుతుంటే రియల్టర్లు భూ అభివృద్ధి పేరుతో ఎక్కడపడితే అక్కడ మొక్కలు, చెట్లు, వృక్షాలు అన్న తేడా లేకుండా నరికి వేస్తున్నారు. ఒక చెట్టును గాని వృక్షాన్ని గాని నరికితే దాదాపు 20 మొక్కలు నాటాలన్న నిబంధనలు అటవీశాఖ రూపొందించింది. అటవీశాఖ అధికారులు తమ శాఖ రూపొందించిన నిబంధనలకు ప్రస్తుత కాలంలో నీళ్లు వదిలింది. చెట్లను నరికేందుకు అటవీశాఖ ఉన్నతాధికారులు అనుమతులు ఇస్తున్నట్టు రియల్టర్లు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు మండలంలో పలుచోట్ల చింతచెట్లను అడ్డంగా నరికి వేశారు.. అయితే ఆ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు చెప్పినట్లుగా ఒక్క మొక్క కూడా నాటకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పచ్చని చెట్లు నరికే సమయంలో ఎవరైనా ప్రశ్నిస్తే రియల్టర్లు వారి నోరులను మూయించి పంపుతున్నారు. అవసరమైతే హెచ్చరించి పంపుతున్నట్లు కూడా పలువురు పచ్చదనం ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు ఆరు నెలల వ్యవధిలో లేపాక్షి మండలంలోని కంచిసముద్రం, లేపాక్షి, విభూతిపల్లి గ్రామాల్లో నాలుగు చింత తోపులు నేలకొరిగాయి. ఈ విషయం అటవీశాఖ అధికారులకు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారని. పలువురు పేర్కొంటున్నారు. నేడు మనం నాటిన మొక్కలే రేపటికి చాలా ఉపయోగపడుతాయని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు చెట్లను నరకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని పచ్చదనం ప్రేమికులు పేర్కొంటున్నారు.

జూనియర్ అసిస్టెంట్ మృతి

నివాళులు అర్పించిన నంద్యాల డిఎల్ డిఓ

గుడిబండ అక్టోబర్ 22 ప్రభాతవార్త

మృతుడు లక్ష్మీనారాయణ నాయక్

మండల పరిధిలోని మందలపల్లి తాండకు చెందిన లక్ష్మీనారాయణ నాయక్ గుడిబండ అమరాపురం మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ఇటీవల బదలిపై గుడిబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పనిచేస్తూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న నంద్యాల డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ మృతుడి స్వగ్రామం చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే గుడిబండ డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, జూనియర్ అసిస్టెంట్ రఘురాం, పంచాయతీ కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, హరీష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయండి

బుక్కపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కుమ్మర వీధి , బండ గుర్రప్ప వీధి, న్యూ ఇందిరా నగర్ కాలనీ, లలో డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలంలో రహదారులు బురదమయంగా మారి నడవడానికి వీలు లేకుండా పోతుందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వాపోయారు. దీనికి తోడు గృహస్తులు బట్టలు ఉతడం, గిన్నెలు తోమిన నీటిని, అలాగే బాత్రూంలో మురుగునీటిని సైతం రోడ్డుపైనే వదులుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. తద్వారా రోడ్లపైనే మురుగునీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని వీటిని నివారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో ఎన్ని మార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, ఐదు రోజుల క్రితం కూడా సంబంధిత సెక్రటరీకి విన్నవించామన్నారు. ఈ విషయమై కార్యదర్శి సాదిక్ వివరణ కోరగా గృహ సర్వే జరుగుతుందని గృహ సర్వ పూర్తయిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

కంబదూరు మల్లేశ్వరునికి కార్తీక శోభ

కంబదూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త,

ప్రత్యేక అలంకరణలో మల్లేశ్వర స్వామి

కార్తీకమాసం ప్రారంభం కావడంతో బుధవారం తొలి రోజున కంబదూరు మండల కేంద్రంలోని పురాతన మల్లేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు వేద మంత్రోచ్చారణలతో అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దీపారాధనలో ఆలయ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. ఆంధ్ర, కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి

ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

దర్శనం చేసుకుంటున్న భక్తులు

వచ్చిన భక్తులు, పర్యాటకులు దీపోత్సవం నిర్వహించగా, మహిళలు పుష్పాలు, దీపాలతో ఆలయ ప్రాంగణాన్ని అలంకరించారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులకు ఈవో దేవదాస్, ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయంలో సాయంత్రం వేళ స్వామివారికి అలంకరించిన పుష్పాలంకార దర్శనం భక్తులను ఆకట్టుకుంటుంది. కార్తీక మాసం రోజున ఈ శివాలయంలో పూజలు నిర్వహిస్తే మంచి జరుగుతుందని భక్తులు నమ్ముతుంటారు. నెలరోజుల పాటు మల్లేశ్వర ఆలయంలో కార్తీక మాస పూజలు నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు తెలియజేశారు.

జె.సిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం -జిల్లా ఎస్పి జగదీష్

గుత్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ మాట్లాడుతున్న దృశ్యం

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో పోలీసుల మనోభావాలు కించపరిచేరీతిన తాడిపత్రి ఏఎస్పి రోహిత్కుమార్చౌదరి పట్ల తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి జగదీష్ స్పష్టం చేశారు.. గుత్తి అర్బన్ పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. గుత్తిలో పోలీస్ శాఖకు సంబంధించిన స్థలాలను పిపిపి పద్ధతిన వాణిజ్యపరంగా వినియోగిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా తమ విధులను నిర్వహించాలని అందుకు అనుగుణంగా అధికారులు అండగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. చోరీల కేసుల్లో త్వరితగతిన రికవరీలు వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఎస్పి పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖల అధికారులతో తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పి పేర్కొన్నారు. అంతకు మునుపు స్టేషన్ ప్రాంగణంలో గార్డ్ ఆఫ్ హానర్తో ఎస్పికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు, అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐలు సురేష్బాబు, నాగప్ప, ఏఎస్ఐలు నాగమాణిక్యం, రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మినారాయణయాదవ్

చిలమత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త

లక్ష్మినారాయణయాదవ్

అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా చిలమత్తూరుకు చెందిన లక్ష్మినారాయణయాదవ్ను నియమిస్తూ అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష్మినారాయణ యాదవ్ గత 15 సంవత్సరాలుగా అఖిల భారత యాదవ మహాసభకు సహాయ సహకారాలు అందించి యాదవ హక్కుల కోసం పనిచేశారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక యాదవ సమస్యలపై పనిచేస్తూ సంఘాన్ని పటిష్ట పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందుకు గాను యాదవ సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్టపరిచి విస్తృత పరిచేందుకు సంఘీయుల మధ్య మరింత ఐక్యత పెంపొందిస్తారని లక్ష్మినారాయణయాదవ్ను అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వాహనాల పార్కింగ్ పై అవగాహనతో ఉండాలి-ఎస్సై రమేష్ బాబు

సోమందేపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త

వాహనాల పార్కింగ్ పై అవగాహన కల్పిస్తున్న, ఎస్సై రమేష్ బాబు

మండలంలోని ముఖ్యంగా టౌన్ లో వివిధ కార్యకలాపాల కోసం ఉద్యోగాల కోసం తదితర పనుల కోసం వెళ్లి ప్రజలు ముఖ్యంగా గమనించాల్సిన విషయం టూ వీలర్ వాహనాలను పార్కింగ్ చేసే ప్రాంతాలలో సేఫ్టీ గా అనువైన ప్రాంతాలలో పార్కింగ్ చే

జగన్మోహన్‌రెడ్డిని కలిసిన అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి

పామిడి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డిని కలిసిన నారాయణస్వామి, నరశింహ.

భవిష్యత్తు మనదే.. రాబోయేది మన ప్రభుత్వమే.. అధైర్య పడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని అండగా ఉంటానని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రేణులకు భరోసా ఇచ్చరు. మండల పరిదిలోని అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి, వంకరాజు కాల్వ మాజీ సర్పంచ్ కుమారుడు తలారి నరశింహ బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైసీసీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. పామిడిలో పార్టీ కార్యకళాపాలు, నాయకులు పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను నిరశిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని తెలిపారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారితో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే మన (వైసీపీ) ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని చాటిచెబుతూ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నైరుతీరెడ్డి నేతృత్వంలో మరోసారి గుంతకల్లుపై వైసీపీ జెండాను ఎగురవేసి మిమ్మల్ని (జగన్మోహన్‌రెడ్డి) తిరిగి ముఖమంత్రిగా చేయటానికి సైనికుల్లా ముందుకెళ్తామని ఆయనకు తెలియజేసినట్లు నారాయణస్వామి, తలారి నరశింహ వెల్లడించారు.

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే

- అభివృద్ధే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం
- ఆపార్టీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు

పామిడి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపడుతారని ఆపార్టీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండాపురం గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరశిస్తూ ఆపార్టీ శ్రేణులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాసంక్షేమం అభివృద్ధే వైసీపీ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో రూ.వేల కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాలల నిర్మాణాలను ప్రారంభించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్డీఏ కూటమి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి రూ.కోట్లను దండుకోవాలని చూస్తున్నారని వీరి ఆగడాలను అడ్డుకునేందుకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు మునగల రంగనాయకులు, నరశింహ, కొడవండ్ల రామాంజనేయులు, రామచంద్ర, బాబురెడ్డి, జమ్మన్న, పామిడి సూరి, బాబాసాహేబ్, రజాక్, ఓబుళేసు, బాస్కర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రధాని కర్నూలు సభ !

అనంతపురము, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

కర్నూల్‌లో ఈ నెల 16న జరిగిన బహిరంగ సభ వల్ల, ఈ రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.100 కోట్లు ఖర్చు తప్ప100పైసల ప్రయోజనం కూడా లేక పోగా, ఆద్యంతం తమ వైఫల్యాలను కప్పుపుచ్చుకోవడం కోసమే అన్నట్లు సాగిందని రాజకీయ విశ్లేషకులు కేవీ రమణ పేర్కొన్నారు. 20 సంవత్సరాలుగా ప్రజల నెత్తిన నాలుగు స్లాబుల జిఎస్టితో, ప్రజల రక్త మాంసాలను పీల్చేయడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి, తద్వారా ఉత్పత్తి రంగం దెబ్బతిని పేదరికం పెరగడానికి మేమే కారణం అని, నేటికీ అతి తక్కువ క్రూడ్ ఆయిల్ ధర ఉన్నప్పటికీ డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచి, బంగారం పేదవాడికి అందని ద్రాక్ష పండుగా చేసేసామన్న నిజాలను చెప్పి ఉన్నా కొంతమేరకైనా తమ తప్పులను సరిదిద్దుకున్నవారుగా ప్రయోజనం ఉండేది. కేంద్రంలో చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు 20 పార్టీల మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటు చేయడం, రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి పోటీ చేసినా ప్రతిపక్షానికి 40 శాతం ఓట్లు రావడం అనే తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే దానిలో భాగంగా, నరేంద్ర మోడీని బాబు, బాబుని నరేంద్ర మోడీ ఒకరినొకరు జాకీలపై జాకీలు వేసి లేపు కోవడం కోసమే బహిరంగ సభ అన్నట్లు జరగడం అత్యంత జుగుప్సాకరం. దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. అంతేకాకుండా వ్యక్తి పూజ తారస్థాయికి చేరి మోదీ లేకపోతే మనంలేము, మన దేశమే లేదు అనే కాన్సెప్ట్ తీసుకురావడానికి శతవిధాలా ప్రయత్నించారని విమర్శించారు ఏ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తే, ఆ రాష్ట్రం పాట పాడే సాంప్రదాయమే మాది అని, ఎన్నికలు లేనప్పుడు మేము ప్రజలను,ప్రాంతాలను పట్టించుకోమనే సంకేతాలను బీజెపి ప్రజలలోకి పంపించి ఏనుగు తనంతకు తానుగా తలపై మట్టి వేసుకున్నట్టు వేసుకున్నది. ఇది ముమ్మాటికీ బాబు సహవాస కోసమే. అందుకే ఈ సభ ఎన్డీఏకు, ముఖ్యంగా బీజేపీకి, ఆ తరువాత అత్యంత వెనుకబడిన రాయలసీమకు నష్టదాయకమైన సభగా చరిత్రలో మిగిలిపోయిందని కెవి.రమణ విమర్శించారు.

29న సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల జిల్లా జట్ల ఎంపిక

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరగనున్న సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడా పోటీలకు సంబంధించి జిల్లా స్థాయి క్రీడా కారుల ఎంపిక పోటీలలో ఈ నెల 29న నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి ఎస్ఎం.మంజుళ పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపికలకు సంబంధించి పిటిసి గ్రౌండ్‌లో అథ్లెటిక్స్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, కోకో, క్రికెట్ జట్ల ఎంపిక జరుగుతుందన్నారు. అదే విధంగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఫుట్‌బాల్, హాకీ, నాన్ టెన్నిస్ ఎంపికలు జరుగుతాయన్నారు. డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో వ్రెస్టింగ్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, యోగ, డ్యాన్స్, మ్యూజిక్ షార్ట్ ప్లే ఎంపికలు, ప్రసన్నాయనపల్లి స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ పోటీలను నిర్వహించి జిల్లా జట్ల ఎంపికను నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

సెక్టోరియల్స్ నియామకాలపై విచారణకు ఆదేశం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో ఇటీవల జరిగిన సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల నియామకంపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విచారణకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ నియామకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని, వీటి పైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఈనెల ఆరవ తేదీ పిజిఆర్ఎస్‌లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న, మరికొందరు ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ నియామకాలపై త్రీ మ్యాన్ కమిటీతో విచారణకు ఆదేశిస్తూ, కమిటీ చైర్మన్‌గా అసిస్టెంట్ కలెక్టర్, కమిటీ సభ్యులుగా సోషల్ వెల్ఫేర్ డిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిలను నియామిస్తూ ఈనెల 19వ తేదీ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ తర్వాత ఏడు రోజుల్లో నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన శింగనమల వైఎస్ఆర్‌సిపి యూత్

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మొక్కను అందజేస్తున్న సాయి వెంకటరెడ్డి, చింటు, పక్కన సాంబశివారెడ్డి

శింగనమల, అక్టోబర్ 22 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో శింగనమల వైఎస్ఆర్‌సిపి యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో తాము కలవడం సంతోషంగా ఉందని, అది కూడా మా నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో కలవడం ఇంకా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

వైఎస్.జగన్‌ను కలిసిన యూత్‌లో చింటు, సాయి వెంకటరెడ్డి, అభి, సాయి తదితరులు ఉన్నారు.

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బోగాతి నారాయణరెడ్డి

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి పూల బొకేను అందిస్తున్న బోగాతి నారాయణరెడ్డి

శింగనమల, అక్టోబర్ 22 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికైన సందర్భంగా బుధవారం తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌తో కలిసి వైఎస్ఆర్‌సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బోగాతి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బోగాతి విజయప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

పేదల ఇంటిపట్టాలను ఇవ్వాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి

సమావేశంలో మాట్లడుతున్న జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 22 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని వీరభద్రకాలని, కెవిఎస్‌నగర్, గిరిప్రసాద్‌నగర్ లో దాదాపు 1000 కుటుంబాలు గత 28 సంవత్సరాలుగా జీవిస్తున్నారు. కాలని వాసులకు ఇంటిపట్టాలు మంజూరుచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి ప్రభుత్వన్ని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో కాలనివాసులను కలుపుకొని పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతామన్నారు. బుదవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశం నిర్వహించారు.

ఈ సమావేశం బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి బండి రామక్రిష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో శింగనమల నియో జకవర్గం కార్యదర్శి టి. నారాయణస్వామి, సహాయకార్యదర్శి చెన్నప్పయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్ల డుతూ భారతకమ్యూనిస్టుపార్టీ ఈ దేశంలో శతజయంతి వేడుకలు దేశవ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని ముగింపు సభలు తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల మందితో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు చేపట్టేటు వంటి ప్రజావ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి నాయకులందరు కృష చేయాలన్నారు. నియోజకవర్గంలో పార్టీకి పట్టు ఉన్న అన్ని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కార్య దర్శిలు పెద్దయ్య, రాముడు, మధుయాదవ్, నాగార్జున, ప్రజా సంఘాల నాయకులు హరిక్రిష్ణ, టీవి రామాంజనేయులు, శ్రీనివాసుచౌదరి, శ్రీనివాసులు, బుక్కరాయ సముద్రం మండల సహాయకార్యదర్శి ఆనంద్‌కుమార్, కౌన్సిల్ సభ్యులు లక్ష్మిదేవి, సుంకన్న, సర్దాం, శీనా, రామాంజనేయులు, చిన్న తిరుపతయ్య, పెద్దతిరుపతయ్య, వన్నూరుస్వామి, భాస్కర్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ఆమడగూరు నూతన ఎస్ఐగా బి. సుమతి భాధ్యతలు

అమడగూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త

ఆమడగూరు మండల ఎస్ఐగా బి.సుమతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. పట్టపర్తి జిల్లా ఎస్పి ఎస్. సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు కదిరి వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్న సుమతి బుధవారం ఆమడగూరు ఎస్ఐగా భాద్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వస్తున్న ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్ అగళి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ సుమతి మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులో వున్న ఆమడగూరు మండలంలో గ్యాంబ్లింగ్, తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెడతామని ఆమె పేర్కొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సుమతి

మామ అల్లుళ్ళ మధ్య జరిగిన గొడవ మాత్రమే గ్యాంగ్‌వార్ కాదు

- అనంతపురం రూరల్ డిఎస్పీ వెంకటేశులు

విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న డిఎస్పీ వెంకటేశులు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 22 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిదిలోని గుత్తిరోడ్డు సమీపంలోని నయార పెట్రోల్ బంకు తడకలేరు బ్రిడ్జి వద్ద ఈ నెల 18వ తేదిన జరిగిన గొడవ మామ అల్లుళ్ళ మధ్య జరిగిన గొడవ మాత్రమే అని అనంతపురం రూరల్ డిఎస్పీ వెంకటేశులు వెల్లడించారు. బుదవారం బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్‌ల్లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిఎస్పీ తోపాటు సిఐ పుల్లయ్య, ఎస్ఐ రాంప్రసాద్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గొడవలో గాయపడిన మహేష్ అలియాస్ గుణ, తాటికొండ నాగరాజు ఇద్దరు మామ అల్లుళ్ళు అవుతారు, వీరి మద్య బిజెపి కొట్టాల్లో ఉన్న స్థల విషయంలో ఇద్దరికి మనస్పర్తలు ఉన్నాయి మహేష్ అలియాస్ గుణ అనేవ్యక్తి చెడుఅలవాట్లతో కాలనిలోని ఆడవాళ్ళను అసభ్యముగా మాట్లాడుచుండగా అందుకు తన మామ నాగరాజు మహేష్‌ను పలుమార్లు దండించినాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొన్న మహేష్ గుత్తిరోడ్డు లో మోటార్ సైకిల్ పై కూర్చొని ఫోన్‌ల్లో మాట్లాడుచున్న నాగరాజును చూసి కోపంతో అతన్ని కిందపడేసి రాళ్ళతో కొట్టినందున గాయపడిన నాగరాజు తన బందువులకు ఫోన్‌చేసి జరిగిన విషయం తెలపడంతో నాగరాజు బందువులు 10 మంది వచ్చి మహేష్‌ను కిందపడేసి అక్కడే ఉన్న రాళ్ళతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ విషయంలో ఇరువురి ఫిర్యాదు మేరకు హత్యాప్రయత్నం కేసులు రెండు వర్గాల పై నమోదుచేసినాము, మహేష్ పై దాడిచేసిన వారిలో 5 మందిని ముద్దాయిలను ఎస్ఐ రాంప్రసాద్ అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా ముద్దాయిలకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఏదైన ఒక సంఘటనకు సంబందించి వీడియోలు, ఫోటోలు సోషియల్ మీడియాలో పోస్టుచేసేవారు జరిగిన సంఘటనకు సంబందించిన వాస్తవాలను పోలీసువారిని సంప్రదించి నిజాలను తెలుసుకొని సోషియల్ మీడియా పోస్టుచేయవలెను, తప్పుడు పోస్టులు సోషియల్ మీడియాలో పోస్టుచేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక

వాలీ బాల్ జిల్లా జట్టుకు ఎంపికైన బాలికలు

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరగనున్న ఎస్జిఎఫ్ అండర్-17 బాలురు, బాలికల వాలీబాల్ జట్టు బుధవారం ఎంపిక చేశారు. నగరంలోని న్యూటౌన్ బాలుర ఉన్నత పాఠశాలలో జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలను తొలుత నిర్వహించారు. కార్యక్రమానికి డిఇఓ ప్రసాద్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపును తీసుకురావాలని ఆయన సూచించారు. డివిజన్ స్థాయి పోటీలలో బాలుర విభాగంలో అనంతపురం డివిజన్ బాలికల విభాగంలో పెనుకొండ డివిజన్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అదే విధంగా బాలుర విభాగంలో కళ్యాణదుర్గం, బాలికల విభాగంలో గుంతకల్లు డివిజన్ రన్నర్స్‌గా నిలిచారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. బాలుర విభాగంలో భానుతేజ, మంజునాథ్, గోవర్ధన్, లక్ష్మిప్రసన్నకుమార్; వరుణ్‌కుమార్, అభి, భరత్‌కుమార్, చరణ్‌యాదవ్, గణేష్, ఈశ్వర్, ఉదయ్‌కిరణ్, ముస్కిన్‌లు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అదేవిధంగా బాలికల విభాగంలో అక్షర, లక్ష్మిప్రియ, సుశీత, గుణప్రవళ్లిక, అరుంధతి, కుసుమ, జ్యోతి, నవిత, మానస, నికిల, సాయిదర్శిణి, స్మృతి కీర్తనలు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఏడి-2 మునీర్, పిడి గోపాల్‌రెడ్డి, ఎస్జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మినారాయణ, సుహాసిని, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి రాజకీయ గ్రహణం

సర్వసభ్య సమావేశానికి హాజరు కాని ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి రాజకీయ గ్రహణంతో వాయిదాల పర్వం కొనసాగుతుంది ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల స్థాయి అధికారులు ఈనెల 21న సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. మండలంలోని 17 మంది పంచాయతీ సర్పంచులు పదిమంది ఎంపీటీసీలు ఉన్నారు. వీరందరికీ సమాచారం తెలిపి ప్రోటోకాల్ పాటించినట్లు ఎంపీడీవో లక్ష్మీనరసింహ తెలిపారు. వీరు మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరై ప్రభుత్వ పథకాల అమలు తీరు ప్రజల సమస్యలు గ్రామాల అభివృద్ధి వంటి అంశాలపై చర్చ జరగాలి. అయితే వైసీపీ మద్దతుదారులు సర్పంచులు, ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. ప్రజా ప్రతి నిధులు అయి ఉండి సమావేశం జరగకుండా ఆటంకం కలిగించడం సమంజ సము కాదని ఎటువంటి సమస్యలైనా సమావేశంలో మాట్లాడవచ్చని కొందరు అధికారులు నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో సమావేశం వాయిదా వేసి 22 బుధవారం నిర్వహించారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు యధా విధంగా సమావేశానికి గైర్హాజరయ్యారు. వీరు వారి స్థానాన్ని మరిచి నియోజకవర్గం వైసీపీ అధిష్టానం కనుసైగల్లో నడుస్తూ ఉద్దేశపూర్వకంగానే సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదని విశ్వసనీయ సమాచారం. సమావేశం జరగాలంటే ఫోరంకు నలుగురు ఎంపీటీసీలు ఉండాలి లేకపోవడంతో సమావేశాన్ని మరలా వాయిదా వేసినట్లు ఎంపీడీవో లక్ష్మి నరసింహ ప్రస్తుత పరిస్థితులను ఉన్న స్థాయి అధికారుల దృష్టికి తెలిపి వారి ఆదేశాల మేరకు తదుపరి సర్వసభ్య సమావేశం నిర్వహణ చేపడతామన్నారు తెలిపారు. ప్రభుత్వ సమావేశాలకు వైసీపీ మండల స్థాయి ప్రజాప్రతినిధులు రాజకీయరంగు పులమడంతో మండల స్థాయి అధికారులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రజా ప్రతినిధులు అయి ప్రజా సమస్యల వేదికను హాస్యాస్పదం చేయడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు

29న జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశం

- జడ్పి సిఇఓ శివశంకర్

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఈ నెల 29న నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ శివశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ప్రధాన సమావేశ భవనంలో ఆర్థిక, ప్రణాళిక, పనులు గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్య సేవల స్టాండింగ్ కమిటీ సమా వేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదనపు సమావేశ భవనంలో మహిళా శిశు సంక్షేమం, వ్యవసాయం, సాంఘీక సంక్షేమం, స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఆయా కమిటీల చైర్మన్ల అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుం దన్నారు. సమావేశానికి ఆయా కమిటీలలోని జడ్పిటిసి సభ్యులతోపాటు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన సూచించారు.

కాలభైరవస్వామి ఆలయంలో ఘనంగా కార్తీక మాస పూజలు ప్రారంభం

- రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అమావాస్య పూజలు
- దీపోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

అలంకరించిన కాలభైరవస్వామి మూల విరాట్, పూజలు నిర్వహిస్తున్న భక్తాదులు

అనంతపురము, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో రెండు రోజుల పాటు అమావాస్య పూజలు, కంకణదారణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. ధర్మవరం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుమ్మడికాయలపై దీపాలు వెలిగించి.. భైరవునికి పూజలు చేశారు. అమావాస్య తరువాత కంకణదారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వద్ద పూజించిన కంకణాలను భక్తులకు అందజేశారు. ఆ తర్వాత భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పూజారి ధనుంజయ ఆచారి మాట్లాడుతూ.. ఆలయంలో కార్తీక మాస పూజలు ప్రారంభమయ్యాని తెలిపారు. నెల రోజుల పాటు ప్రతి సోమ, మంగళ, శనివారాల్లో ప్రత్యేక పూజలు ఉంటాయని చెప్పారు. పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో శివుడి ఎదుట దీపాలు వెలిగించి పూజలు చేస్తే.. ఈతి బాధలు తొలగి విశేషమైన పుణ్యఫలం లభిస్తుందన్నారు.

గ్రంథాలయాలకు పుస్తకాల వితరణ

- డా. జూటూరి షరీఫ్‌కు ప్రశంసలు

గ్రంథాలయానికి పుస్తకాన్ని వితరణ చేస్తున్న కవి డా.జూటూరి షరీఫ్

అనంతపురము, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

ద్విభాషా కవి డా.జూటూరి షరీఫ్ రాసిన "చెట్టు" వచన కవిత్వ పుస్తకాలను పలు గ్రంథాలయాలకు ఉచితంగా అందజేశారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం, మహిళ, బాలల గ్రంథాలయాలకు ఆయన స్వయంగా బహుక రించారు. ఈ సందర్భంగా డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, అసిస్టెంట్ లైబ్రేరి యన్ గోవిందు, మహిళా గ్రంథాలయ అధికారి శ్రీపతిలకు షరీఫ్ పుస్తక వితరణ చేశారు. అనంతరం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పండిట్ రియాజుద్దీన్ అహ్మ ద్, సాహిత్య భారతి వ్యవస్థాపకులు గుంటి మురళీకృష్ణ తదితరులు మాట్లా డారు.

04ATP13_04ATP13.qxd 22-10-2025 PM 10:58 Page 1

హంద్రీ నీవా నీరు రాకతో గ్రామాల్లో సంతోషం కనిపిస్తోంది.

ప్రతి చెరువును నింపాలన్నదే తమ లక్ష్యం.. పరిటాలసునీత

ఆలమూరు చెరువుకు జలహారతి, సారె సమర్పణ

ఆలమూరు చెరువుకు జల హారతి ఇస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

అనంతపురం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త : హంద్రీనీవా కాలువనీళ్లురాకతో రాప్తాడు నియోజకవర్గంలోని పలుగ్రామాల్లో సంతోషం కనిపిస్తోందని ఎమ్మెల్యే పట్టాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు చెరువుకు హంద్రీ నీవానీరుచేరిమరువపారడంతో ఆమె గ్రామానికి వెళ్లారు. గ్రామంలోనిటిడిపినాయకులు, రైతులు,గ్రామస్తులు ఆమెకి ఘన స్వాగతం పలికారు. చెరువుకు నీరు చేరి మరువ పారడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు.అక్కడగంగపూజనిర్వ హించి. జలహారతి ఇచ్చారు. గంగమ్మతల్లికి సారె సమర్పిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతమా ట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి హంద్రీ నీవా నీరు రాదని వైసీపీ నాయకులు దుష్ప్ర చారం చేశారన్నారు. ఇప్పుడు గతంకంటేఎక్కువగా అన్ని చెరువులకు నీరు అందుతోందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు దుష్ప్రచారం మానాలన్నారు. వారి హయాంలో ఎన్ని చెరువులకు నీళ్లు ఇచ్చారో సమాధానం చెప్పే ధైర్యం కూడా వారికి లేదన్నారు. అవకాశం ఉన్న ప్రతి చెరువుకు మీరు అందించాలన్నదే తమ లక్ష్యం అన్నారు.

పోలీసుల విధులకు, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠినచర్యలు తప్పవు

- ప్రతింటిని సోదా చేసిన ఎస్పీ తుపాకీలు కలిగిఉన్నారన్న సమాచారంతో సోదాలు - 85 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలు సీజ్

ధర్మవరంటౌన్, అక్టోబరు 22 ప్రభాతవార్త

పోలీసుల విధులకు, ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని సత్యసాయిజిల్లా ఎస్పీ సతీశ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో ఎస్పీ ధర్మవరం, పెనుకొండ డీఎస్పీలు హేమంత్ కుమార్, నరసింగప్ప, వన్ టౌన్, టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప తోపాటు 6 మంది సీఐలు 10 మంది ఎస్ఐలు, 156 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలోని ప్రతింటిని ఇంటి పరిసరాలను తనిఖీ చేశారు. ప్రదానంగా రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్న వ్యక్తుల ఇళ్లలో సోదాలుచేశారు. రౌడీషీటర్ ఇంటికి వెళ్లివారి కుటుంబసభ్యులతో మాట్లాడి మంచి ప్రవర్తనలో నడుచుకునే విధంగా మీరు కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. తుపాకులు కలిగి ఉన్నారన్న సమాచారంతో ప్రతి ఇంటిని సోదాచేశారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి సంఘటనతలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.నెంబరు ప్లేట్లు,రికార్డులు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... కార్డెన్ సెర్చ్ లో భాగంగా ఎవరు తప్పించుకోకుండా 16 బృందాలు ఏర్పాటుచేసి రెండు డ్రోన్ కెమరాలు, బాడిపన్ కెమరాలు, మొబైల్ స్కానింగ్ చెక్ డివైసెస్ వినియోగించడం జరిగిందన్నారు. మొబైల్ స్కానింగ్ ఫింగర్ ప్రింట్ డివైసెస్ వినియోగించి పాత నేరస్తుల డేటాను సేకరించడం జరిగిందన్నారు. 6మంది రౌడీషీటర్లు, 8 మంది సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను గుర్తించి పరిశీలించామన్నారు. 25ఏళ్ల క్రితం నేరాలు చేసిన వారు కూడా ఈ కాలనీలో ఉన్నారన్నారు. కాబట్టి వారిని కూడా కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని సూచించామన్నారు. గత 15ఏళ్ల నుంచి ప్రశాంతమైన జీవితం గడుపుతున్న వారిపై ఉన్న రౌడీషీట్లను తొలగించడం జరుగుతుందన్నారు. రాత్రి సమయాల్లో తాగి గొడవలు. అల్లర్లు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై రౌడీషీట్లు తెరవడంజరుగుతుందన్నారు.రికార్డులు, నెంబర్ ప్లేట్లు లేని 85 ద్విచక్రవాహనాలను, 4 ఆటోలను సీజ్ చేశామన్నారు. అదే విధంగా ఇందిరమ్మకాలనీలో 4 సీసీ కెమరాలు ప్రస్తుతానికి ఉన్నాయని, మరో 10 సీసీకెమరాలు ఏర్పాటుచేయడానికి చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు.

ఇందిరమ్మకాలనీలో పర్యటిస్తున్న ఎస్పీ, డీఎస్పీ, సీఐలు

ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ

మునిసిపల్ అనుబంధ శాఖల పనితీరు పై జిల్లా కలెక్టర్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి... పబ్లిక్ హెల్త్అధికారులుసమన్వయంతో రెండు నెలల లోగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుత్తిలో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ స్థలాన్నికేటాయించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతిరోజు ప్రజలకు తాగునీటి సరఫరా పై సమీక్షించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురం ప్రభుత్వ ప్రధాన సర్వజన ఆస్పత్రిలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. అలాగే మెప్మా ఆధ్వర్యంలో తృప్తి క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన భోజన వసతి కల్పించే విధంగా క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతపురం శివారు ప్రాంతంలో ఉన్న శిల్పారామంలో ఖాళీగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులను ఆసక్తి ఉన్న సహాయక బృందాలకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. టిడ్కో లబ్ధిదారులకు ప్రస్తుతం వారు ఉన్న చిరునామా మార్పులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని అలాగే మునిసిపల్, మెప్మా మరియు టిడ్కో శాఖలుసమన్వయంతో లబ్ధిదారులు ప్రస్తుతం ఉన్న అద్దె ఇళ్ల ప్రాంతం నుండి టిడ్కో ఇళ్ళ కు శాశ్వత చిరునామా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఖాళీగా ఉన్న ఇళ్లల్లో పూర్తిస్థాయిలో గృహప్రవేశాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ పనులు ఇతర మౌలిక వసతుల కల్పన పనులను పూర్తి చేయాలని ఖాళీగా ఉన్న ఇళ్ల వివరాలను జిల్లా కమిటీకి సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నపాటి సమస్యలను పరిష్కరించుకొని మున్సిపాలిటీలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ముఖ్యంగా మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతపరచాలని త్రాగునీటి సరఫరా పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. అనంతరం తాడిపత్రి మున్సిపాలిటీకి సంబంధించి ఇదివరకే వినియోగించకుండా మిగిలిపోయిన సోలార్ ప్రాజెక్టుకు నిర్వహణకు బి ఆర్ జి ఎఫ్ నిధులు రూ. 88 లక్షలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్ డి యం ఎ నాగరాజు, అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, తాడిపత్రి శివరామకృష్ణ, కళ్యాణ్ దుర్గం వంశీకృష్ణ భార్గవ్, రాయదుర్గం దివాకర్ రెడ్డి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, టి .ఈ. లు వాసుదేవ రెడ్డి, భవాని, అర్షద్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో వేధింపులపై సీనియర్ నాయకుడు ఆందోళన

మొదటిపేజీ తరువాయి... మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సిరివరం కిష్టప్పను ఎమ్మెల్యే కార్యాలయానికి పిలిపించి ప్రస్తుతం నిర్వహిస్తున్న డీలర్ షిప్‌కు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిరివరం కిష్టప్ప గత 35 సంవత్సరాలుగా తాను డీలర్ షిప్ నిర్వహిస్తూ ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నిర్వహిస్తున్నట్టు ఘాటుగా సమాధానమి చ్చినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. తాను డీలర్ షిప్‌కు ఎట్టి పరిస్థితులలోనూ రాజీనామా చేయనని ఖరాకండిగా ఎమ్మెల్యే కార్యాలయంలో తెగేసి చెప్పినట్టు సమాచారం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కూడా తనకు ఎలాంటిసమస్య ఎదురుకాలేదనివారితో పేర్కొన్న ట్టు తెలిసింది. ఆ తరువాత ఆవులరెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయానికి పిలిపించి సిరివరం చెరువు సంఘం అధ్యక్షుని పదవికి బలవంతంగా రాజీనామా చేయించినట్లు అందుకు సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత గ్రీన్ పార్క్ నాగరాజు తనను డిమాండ్ చేసినట్లు ఆవులరెడ్డి లేపాక్షిలో ఎన్టీఆర్ విగ్రహం ముందు ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తాను సిరివరంలో నిరంతరం కష్టపడి పని చేశానని అయినా నాకు తీరని అన్యాయం జరిగిందని ఆవులరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ కోసం తాను నిరంతరం కష్టపడ్డానని ఆయన అన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి తల బాదుకుంటున్న దృశ్యం

ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి ఉండబండ ఆలయ ఈవో

-మంత్రికు వీరభద్రస్వామి ప్రసాదాలు అందజేత

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందిస్తున్న ఆలయ ఈవో కె.విజయ్‌కుమార్

ఉరవకొండ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను బుధవారం విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంవద్ద గల ఉండబండ వీరభద్రస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ షాలువాకప్పి పూలమాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. మంత్రి పాల్తూరు, హావళిగి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వెళుతుండగా ఆలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పురుషోత్తం, మంజునాథ్ తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం అక్టోబర్ 22 ప్రభాతవార్త

కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర చికిత్స చేయించుకున్న పలువురికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం రాయదుర్గంలోని తన స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు. కనేకల్ కు చెందిన ఫక్రుమ బీ రూ.2,12,213, కదిరంపల్లికి చెందిన తగ్గుపర్తి భానుకురూ.2,00,000, కనేకల్లు టౌన్ కు చెందిన పద్మావతి కుటుంబాలకు రూ.20,000 చొప్పున అందచేశారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆపరేషన్లు చేయించుకొన్నవారు అవసరమైన బిల్లులు సకాలంలో సమర్పిస్తే ఆర్థిక సహాయం అందించే ప్రయత్నం చేస్తానని ఆయన సూచించారు.

స్వశక్తితో పంచాయితీలు సమగ్ర అభివృద్ధి సాధించాలి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, అక్టోబర్ 22 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీలు స్వశక్తితో సమగ్రాభివృద్ధి సాధించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డిపిఆర్‌సి భవనంలో రెండు రోజులపాటు జరగనున్న గ్రామ పంచాయితీ సొంత ఆదాయ వనరులపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ.. పంచాయితీ రాజ్ వ్యవస్థలోని మూడంచెలలో గ్రామ పంచాయితీలో కీలక మన్నారు. గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందేందుకు సొంత నిధులను మెరుగుపర్చుకుని పంచాయితీకి ఆదాయాన్ని సృష్టించుకోవాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా సొంత వనరులు పెంపొందించుకునేందుకు దోహద పడుతాయన్నారు. కార్యక్రమంలో జడ్పి సిఇఒ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యలతో పాటు పలువురు ఎంపిడిఓలు డిప్యూటీ ఎంపిడిఓలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసులపై నాటుసారా తయారీ దారుల దాడి

- కానిస్టేబుల్ వెంకటనారాయణ, వెంకటప్రసాద్‌లకు తీవ్ర గాయాలు - స్టేషన్‌లో ఫిర్యాదు

కదిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

దాడిలో గాయపడిన కానిస్టేబుల్ వెంకట ప్రసాద్

ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) పోలీసులపై నాటుసారా తయారీ దారులు దాడి చేసిన ఘటన కదిరి రూరల్ మండలంలోని అల్లిపుర తాండాలో బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసుల బృందం సిఐ సునంద, ఎస్సై సత్యనారాయణ ఆధ్వ ర్యంలో తమ సిబ్బందితో అల్లిపుర తాండాలో నాటుసారా తయారీ దారుల (పాత నేరస్తులు)తనిఖీలు చేపట్టారు. అయితే కొంత మంది సారా తయారీ దారులు పోలీసులపై తిరగబడి మూకుమ్మడిగా ఎక్సైజ్ పోలీసులపై కట్టెలతో దాడి చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుల్ వెంకటనారాయణ, వెంకటప్రసాద్‌ల తలకు బలమైన గాయాలు కావడంతో హుటాహుటిన కదిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఫిర్యాదు మేరకు కదిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకుని సిఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు అల్లిపుర తాండాలో సారా తయారీ దారులపై ఆకస్మికంగా దాడులు చేశామని, అయితే కొంత మంది ఘర్షణకు దిగి దాడులకు పాల్పడ్డారని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

పరిటాల అండతోనే పాపంపేట భూముల కబ్జా..

- రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

అనంతపురం రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త : పరిటాల కుటుంబం అండతోనే పాపంపేట భూములను కబ్జా చేస్తున్నారని రాప్తాడు మాజిఎమ్మెల్యే,నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం అనంతపురంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 900 ఎకరాలు కల్గిన ఒక నగరాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారు. పాపంపేట ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న సమస్య అందరికీ తెలిసిందే. 1900 దశకంలో 930ఎకరాల శోత్రియం భూములను శోత్రియం దారులకు బ్రిటీష్‌ప్రభుత్వం అప్పగించిన తర్వాత అనేకమంది రైతులకు క్రయవిక్రయాలుచేశారు. గత ప్రభుత్వంలో హైకోర్టును ఆశ్రయించిన శోత్రియందారుల వారుసుల ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు ఉత్తర్వులను అమలు చేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ క్రమంలో 106 సర్వే నంబరులోని దాదాపు 3 ఎకరాల్లో నిర్మించుకున్న ఇళ్లను తొలిగించాలంటూ కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంతపురం పట్టణంలోని 106 సర్వే నంబరు అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాను. ఇందుకు అనుగుణంగానే హైకోర్టు ఇచ్చిన కంటెమ్ట్ ఆఫ్ కోర్టుకు రెవెన్యూ అధికారులు అఫడవిట్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టుజడ్జి మిన్నకుండిపోయారు. 1986 ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ఉత్తర్వులను కలెక్టర్‌అమలుచేశారు.ఇందులో భాగంగా పోలీసుబందోబస్తు ఏర్పాటుచేసిఆఇళ్లనుకూల్చివేశారు. అనంతపురం పట్టణంలోని 106 సర్వే నంబరులోని ఇళ్లను తొలిగించమని కోర్టు ఆదేశిస్తే...పాపంపేటలోని ఇళ్లను ఎలా తొలిగిస్తారు. కలెక్టర్ కళ్లు మూసుకున్నారా? ఆర్‌డిఓ, పోలీసుయంత్రాంగం కళ్లు మూసుకుందా,ఇంత జరిగినా ఎమ్మెల్యే పరిటాల సునిత నుంచి కనీస స్పందన లేదు.బాధితులనుపరామర్శించలేదు.మేమువిమర్శించాం కనీసంమాట్లాడలేదు.మీ నుంచి న్యాయం ఆశించిన ప్రజలకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారు. ఇదే సమస్యపై బాధితులతో కలిసి గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కలిశా. తప్పుడు డాక్యుమెంట్లతో పేదల ఇళ్లను తొలిగించాలని చూస్తున్నారు. దీనిపై పూర్తి ఆధారాలు మీకు అందజేస్తామని 15నిముషాలు గడువు కావాలని మాజి శాసనసభ్యుడిగా విన్నవించా. ఆయనరెస్పాండ్ కాలేదని, పాపంపేటలో కాలనీలు కాలనీలుఏర్పడుతుంటే ఇన్నేళ్లుగా రాచూరి కుటుంబ సభ్యులు ఏమిచేస్తున్నారు నిద్రపోయారా లేదంటే విదేశాలకు పోయారా తీర్థయాత్రలకు వెళ్లారా హిమాలయాలకు వెళ్లారా ఈభములన్నీ వీరిపెద్దలు,ఎ పంపేట ప్రాంతంలో 14ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వం, ఎంల్ఎల పరిటాల సునీత చేసిన తప్పు. సివిల్‌కోర్టుకు వెళ్లండంటూ కలెక్టర్ సలహాఇచ్చి తప్పించుకోవడం సరికాదు. దేశంలో ఎప్పుడూ ఎక్కడా చూడని అతి పెద్ద భూకబ్జా. 900 ఎకరాలు కల్గిన ఒక నగరాన్ని కబ్జా చేయాలని కుట్ర చేస్తున్నారు. పరిటాల సునితతో సాధ్యమవుతుందని నేననుకోవడం లేదు.మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్...మీరు జోక్యం చేసుకుని సరిదిద్దాలి. లేదంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుంది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చంద్రకుమార్, వైస్ ఎంపీపీ చియ్యేడు కృష్ణారెడ్డి,శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ పవన్ కుమార్, ఆర్ టి యాక్ట్ వింగ్ అధ్యక్షుడు మాధవరెడ్డి, శ్యాంసుందర్ శాస్త్రి, మాజీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఈశ్వరయ్య, ప్రసాద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అధికమంది పాపంపేట బాధితులు పాల్గొన్నారు.

అసాంఘీక శక్తులపై నిరంతర నిఘా ఉంచుతూ శాంతిభద్రలను పరిరక్షించండి

- పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్

- పెండింగ్ కేసులు, చోరీలు, రోడ్డు ప్రమాదాలు, శాంతిభద్రతలపై సమీక్ష

కేసుల పురోగతిపై సమీక్షిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్, విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జగదీష్

పామిడి, అక్టోబర్ 22 ప్రభాతవార్త

చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకళాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచుతూ శాంతిభద్రతలను పరిరక్షించాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్ కేసులకు సంబందించిన రికార్డులను, రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులు, చోరీలు, రోడ్డు ప్రమాదాలు, శాంతిభద్రతలపై సమీక్షించిన ఆయన ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ఇప్పటివరకూ ఎన్ని కేసులు నమోదయ్యాయి.. వాటిలో ఎన్ని కేసులు పరిష్కారం అయ్యాయి.. మిగిలిన పెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయంటూ.. త్వరతగతిన చార్జ్‌షీట్ వేసి బాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని వచ్చిన ఫిర్యాదులపై తక్షణం స్పందించి పరిష్కరిస్తూనే ప్రజల్లో పోలీసుశాఖపై నమ్మకాన్ని పెంచేవిధంగా సేవలను అందించాలన్నారు. చోరీలు జరుగకుండా రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై దృష్టిని కేంద్రీకరించాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక, మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ నియంత్రనకు కృషి చేస్తూనే అవినితీకి తావులేకుండా విధులను అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పామిడిలో గత ఏడాదితో పోల్చుకుంటే ప్రస్తుత ఏడాది నేరాల సంఖ్య తగ్గిందని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపడుతామని తెలియజేశారు. చోరీలను నిర్మూలిస్తామని అందులో బాగంగానే గస్తీల ముమ్మరం, డ్రోన్ల ద్వార పర్యవేక్షిస్తూ అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను తీసుకుంటున్నామని ఈక్రమంలో ప్రజలు కూడా ఇళ్ళకు తాళాలు వేసి ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. అంతకుముందు జిల్లా ఎస్పీ జగదీష్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీరించారు. గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాసులు, పామిడి సిఐ యుగంధర్, గుంతకల్లు 2వ పట్టణ సిఐ మస్తాన్, ఎస్సీ సిసి అంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విచారణలో పాఠశాల గుట్టు రట్టాయేనా?

మొదటిపేజీ తరువాయి... స్వేచ్ఛగా ఉండొచ్చు మీకు స్వేచ్ఛగా ఉంటుంది అనే సమాధానం ఇస్తున్నారని పాఠశాలకు స్వేచ్ఛ కోసం వస్తున్నామా స్వేచ్ఛగా ఉండాలని వస్తున్నావా లేక విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడానికి వెళ్తున్నామా అంటూ ఓ మహిళ బాధిత ఉపాధ్యాయురాలు యొక్క ఆవేదన ఉపాధ్యాయురాలుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడానికి పాఠశాలకు వెళుతున్నాము అంటూ డిఇఓ ప్రసాద్ బాబు కు ఇచ్చినటువంటి ఫిర్యాదులను పై విషయాలన్నీ ఓ బాధిత మహిళ ఉపాధ్యాయురాలు డీఈవో ప్రసాద్ బాబు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగినది ఈ సందర్భంగా డిఇఓ ప్రసాద్ బాబు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఓ బాధిత మహిళ ఉపాధ్యాయురాలు 75 వీరాపురం తాండా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సమస్యలు మా దృష్టికి రాతపూర్వకముగా తీసుకుని వచ్చినది ఈ విషయంపై విచారణ చేపడతాం అన్నారు ఈ ఫిర్యాదుపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

రూ.300 కోట్ల మోసం - దాల్ మిల్ సూరి అరెస్ట్

పుట్టపర్తి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

రైతులను వ్యాపారులను మోసగించి గత ఆరు నెలలుగా పరారీలో ఉన్న నిందితుడు మోరిమి శెట్టి సురేష్ అలియాస్ దాల్ మిల్ సూరి (53) నీ అదుపులోకి తీసుకున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలియజేశారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, రైతులు, వ్యాపారస్తులను మోసం చేసిన నిందితుడు దాల్ మిల్ సూరిని వరంగల్‌లో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇతను రైతులకు అధిక లాభాలు చూపించి ధాన్యాలు అప్పుగా తీసుకొని మోసం చేస్తూ కోట్లాది రూపాయలు గల్లంతు చేసినట్లు తెలియజేశారు. ఇతనిపై శ్రీ సత్యసాయి జిల్లాలో 26 కేసులు, రాష్ట్రవ్యాప్తంగా మరో 26 కేసులు నమోదు అయ్యా అన్నారు. కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లో సహా మొత్తం 57 కేసులు నమోదయ్యాయనీ, వైట్ కాలర్ నేరాలు, భూ వివాదాలు, ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో నిందితుడికి ప్రమేయం ఉన్నట్లు తెలియజేశారు. ఆర్గనైజ్డ్ క్రైమ్ కింద కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ క్రింద చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పీడీ యాక్ట్ ను రద్దు చేయాలని నిందితుడు దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసిందన్నారు. నిందితుడు, కుటుంబ సభ్యులతో కలిసి రూ.300 కోట్లు మోసం చేశారని ఎస్పీ వెల్లడించారు. నిందితుడి ఆస్తులు జప్తు చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇటువంటి మోసగాళ్ల పట్ల రైతులు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస